RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 86 | పేజీలు : 4 | సోమవారం 28 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం.. దర్యాప్తులో భాగస్వామ్యం కోరుతున్న పైలట్లు

ప్రతిభకు ప్రోత్సాహం



- అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా
- మంత్రి లోకేశ్‌తో సమావేశమైన భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజయ్ రెడ్డి
- ఏపీలో అంధుల క్రికెట్‌ను బలోపేతం చేయడంపై కీలక చర్చ
- క్రీడాకారులకు పూర్తి మద్దతు ఇస్తామని లోకేశ్ భరోసా
- అంధ క్రికెటర్ల కోసం ప్రత్యేక మైదానాలు ఏర్పాటు చేస్తామని హామీ
- వారి ప్రతిభ, సంకల్పానికి అండగా నిలుస్తామన్న మంత్రి



జగన్ పాలనలో బీసీలకు ద్రోహం

- జగన్ పాలనలో బీసీలకు తీవ్ర ద్రోహం జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటన
- 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారని వైసీపీ ప్రభుత్వంపై విమర్శ
- బీసీల అభ్యున్నతికి బడ్జెట్‌లో రూ.32,534 కోట్లు కేటాయించామని వెల్లడి
- కూటమి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణకు చిత్తశుద్ధితో ఉందని వెల్లడి

చిత్తూరు జిల్లాలో మరోసారి

ఏనుగుల సంచారం

అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్

- చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం
- ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
- పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
- మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం



అమరావతి

చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, - మిగతా 3లో


దేశంలో బ్రాడ్‌బ్యాండ్ యూజర్ల సంఖ్య పెరుగుతోంది..



- దేశవ్యాప్తంగా 110 కోట్లు దాటిన బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య
- ఆగస్టు నెలలో 0.61 శాతం వృద్ధిని నమోదు చేసిన టెలికం రంగం
- ఒక్క నెలలోనే 1.58 కోట్ల మంది మొబైల్ నంబర్ పోర్టబిలిటీకి దరఖాస్తు
- డిజిటల్ కనెక్టివిటీకి రేటింగ్ ఇచ్చేందుకు ట్రాయ్ నుంచి కొత్త ప్లాట్‌ఫామ్ ప్రారంభం

టీజీపీఎస్సీ కీలక ప్రకటన

- పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల
- టీజీపీఎస్సీ పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల
- అక్టోబర్, నవంబర్ నెలల్లో పరీక్షల నిర్వహణ
- అసిస్టెంట్ సైంటిస్ట్, ఏఈఈ, డీఈవో పోస్టులకు తేదీల ఖరారు
- కంప్యూటర్ ఆధారిత విధానంలో జరగనున్న పరీక్షలు



22ఏ భూముల చిక్కులకు పరిష్కారం


- యూఎల్‌సీ కాలనీలపై ప్రభుత్వం కీలక నిర్ణయం!
- అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూముల క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్
- ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 15 వేల దరఖాస్తులను పరిష్కరించాలని నిర్ణయించింది.
- ఈ నిర్ణయంతో 15 వేలకు పైగా కుటుంబాలకు తమ భూములపై పూర్తి హక్కులు
- ముఖ్యంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 22ఏ సమస్యలను పరిష్కరిస్తూ, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వేగంగా క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టింది.

హైదరాబాద్


తెలంగాణ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూముల క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 15 వేల దరఖాస్తులను పరిష్కరించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో 15 వేలకు పైగా కుటుంబాలకు తమ భూములపై పూర్తి హక్కులు లభించనున్నాయి. ముఖ్యంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 22ఏ సమస్యలను పరిష్కరిస్తూ, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వేగంగా క్రమబద్ధీకరించేందుకు చర్యలు - మిగతా 3లో

నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి

- తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత
- స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- రాష్ట్రపతి ఉత్తర్వులను, తెలంగాణ జీవోను సమర్థించిన న్యాయస్థానం



ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం మాములుగా ఉండదు



- ఖైరతాబాద్ ఉపఎన్నికలో నిర్ణయాత్మక ఫలితం వస్తుందని దానం జోస్యం
- ఈసీని వాడుకుని బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని విమర్శ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్
- ఉపఎన్నికలో పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన దానం



తెలంగాణపై ఎల్ నినో ప్రభావం

- సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు
- నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత
- రానున్న రెండు రోజుల్లో మరింత పెరగనున్న ఎండలు



సోమవారం 28 సెప్టెంబర్ 2026

సీమ వార్త

సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా



అభినందనలు తెలుపుతూ...

భారతీయ జనతా పార్టీ శాఖ, గోరంట్ల మండలం

సోమవారం 28 సెప్టెంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

వికలాంగుడైన జనసైనికునికి....

తోడుగా నిలిచిన "తొట్ల ".

....బైక్ యాక్సిడెంట్ లో కాలు కోల్పోయిన జనసేన కార్యకర్త పొట్టి రెడ్డికి 10 వేల ఆర్థిక సహాయం అందజేసిన తొట్ల గంగాధర్.



గల్లీ జనం కోసం.... స్కూటర్ ఎక్కిన సవిత..!!



అభివృద్ధి పనులే మా పాలనకు నిదర్శనం.. మంత్రి సవిత

సిఎస్ఆర్‌తో బస్‌షెల్టర్లు, ఆర్వో ప్లాంట్లు..

ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీకి మంత్రి సవిత అభినందనలు

వైసీపీ అజెండా స్కామ్‌లు, అవినీతి.

బైక్ మీద వెళ్లి 11 వార్డులో పర్యటించిన మంత్రి సవిత







పెనుకొండ సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంత్రం.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం, అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.అభివృద్ధి పనులే మా పాలనకు నిదర్శనమని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండలో 11 వార్డులో మంత్రి సవిత పర్యటించారు...తన ఇంటి నుండి బైక్ ర్యాలీగా పరమేశ్వరపురం, వెంకటాపురం తాండాకు చేరుకుని ప్రజలతో మాట్లాడారు. స్థానిక సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీ 5 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. - మిగతా3లో



తెలంగాణ గడ్డలో .....

స్వర్ణ నంది "లక్కీ" సాతం..!!

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా "స్వర్ణ నంది అవార్డ్స్ - కీర్తి టాలెంట్ ఐకాన్ అవార్డ్స్"

అవార్డు అందుకున్న బిజెపి నేత లక్ష్మీనారాయణ.

శుభాకాంక్షలు తెలియజేసిన... బిజెపి గోరంట్ల మండల శాఖ.







గోరంట్ల (హైదరాబాద్) సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంత్రం.

భారతీయ జనతా పార్టీ గోరంట్ల మండల అధ్యక్షులు, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ తెలంగాణ రాజధాని హైదరాబాదులో స్వర్ణ నంది అవార్డు అందుకున్నారు. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఁ మెగా ఈవెంట్స్ వ్యవస్థాపకురాలు పి. శిరీష రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బిర్లా ఆడిటోరియం, సైన్స్ మ్యూజియం, హైదరాబాద్ లో "స్వర్ణ నంది అవార్డ్స్ ఁ కీర్తి టాలెంట్ ఐకాన్ అవార్డ్స్ - 2026" కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా జరిగింది.సమాజంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ, కళా మరియు సేవా రంగంలో తమ ప్రతిభను చాటుతున్న ప్రముఖులను గుర్తించి సత్కరించడం ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకురాలు శిరీష రెడ్డి తెలిపారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ప్రతాని రామకృష్ణ గౌడ్ - ఫిల్మ్ చాంబర్ చైర్మన్. రత్న - సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రముఖ ఫిల్మ్ ఁ టీవీ నటుడు గౌతమ్ రాజ్, ప్రముఖ ఫిల్మ్ డైరెక్టర్ చినిమిల్లి మణికుమార్, విశ్వక్ మూవీ డైరెక్టర్ వేణు తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారి చేతుల మీదుగా ఎంతో మంది కళాకారులకు, సామాజిక సేవకులకు అవార్డులు అందజేశారు. ఈ వేడుకలో గోరంట్ల బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ కి సమాజ సేవ విభాగంలో స్వర్ణ నంది పురస్కారం అందజేశారు. గత కొన్నేళ్లుగా - మిగతా3లో

భూతద్దంలో చూసి బురద చల్లుతారా....

క్వాలిటీలో నో కాంప్రమైజ్..!!







మునుపెన్నడూ లేనట్లుగా... గోరంట్ల మండలంలో వందల కోట్ల ఖర్చుతో అభివృద్ధి.

ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని... ఒక యూట్యూబర్ ప్రయత్నిస్తోంది.

స్పష్టం చేసిన.. టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి.

పాల్గొన్న హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ జిల్లా కార్యదర్శి నరేష్.

గోరంట్ల సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంత్రం.

కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడ నాణ్యత తగ్గలేదని తెలుగుదేశం పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి స్పష్టం చేశారు. ఒక యూట్యూబ్ నిర్వాహకురాలు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలన్న కుట్రపూరిత ఆలోచనలతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు చేపడుతున్న పనుల్లో నాణ్యత మరింతగా పెంచామని అవగాహన లేని వ్యక్తులు బురద చల్లేశీదుకు ప్రయత్నిస్తున్నారని బాలకృష్ణ చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. గోరంట్ల మండలంలో ని గోరంట్ల నుంచి మారుమూల ప్రాంతమైన కొలిమి పల్లి వద్ద వరకు నాలుగున్నర కోటికి పై గా నిధులతో ఇటీవల తార రోడ్డు నిర్మించడం జరిగిందని అయితే మొన్న కూర్చున్న వర్షానికి రోడ్డు పక్కన వేసిన మట్టి లో తేమ ఎక్కువై ఆ రోడ్డును వెళుతున్న ఒక వాహనం ఆ మట్టిలో దిగబడితే పూర్తిగా రోడ్డు నిర్మాణం నాసి రకంగా ఉందని ఒక యూట్యూబర్ అసత్య ప్రచారం చేస్తోందని రోడ్డు నిర్మాణపై ఎలాంటి అవగాహన లేకుండా కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా ప్రవర్తిస్తుందని ఇలాగే వ్యవహరిస్తే తగు చర్యలు తప్పవని బాలకృష్ణ చౌదరి హెచ్చరించారు.అనంతరం హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వము వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో గోరంట్ల మండల వ్యాప్తంగా మారు మూల గ్రామాలకు సైతం రోడ్లు వేయడం జరిగిందని ఎక్కడ నాణ్యతలు రాజీ పడకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడైనా చిన్నపాటి పొరపాట్లు ఉంటే మండలం నాయకులు దృష్టికి గాని అధికారులు దృష్టికి గాని కాంట్రాక్టర్ గుర్తి గాని తీసుకువస్తే తప్పకుండా వాటిపై చర్య తీసుకుంటామని అలాకాకుండా - మిగతా3లో

మున్సిపల్ బరిలో కూటమి అభ్యర్థుల గెలుపు లక్ష్యం.

కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో తీర్మానం.

పుట్టపర్తి డెస్క్ సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంత్రం. జిల్లా ఎన్ డి ఏ సమన్వయ సమావేశంలో తెలుగుదేశం బిజెపి జనసేన మూడు పార్టీలకు సంబంధించిన 9మంది కమిటీతో మున్సిపాలిటీలకు ఎన్నికలకు సంబంధించి వాడు కౌన్సిలర్లు ఎవరెవరు పోటీ చేస్తారో వారి బయోడేటా తీసుకొని మూడు పార్టీలు చర్చించి రానున్న ఎలక్షన్స్ లో అన్ని మున్సిపాలిటీలు అన్ని వార్డ్ కౌన్సిలర్లు నూటికి నూరు శాతం విజయం సాధించాలని అందరూ కలిసి పని చేయాలని మూడు పార్టీల అధ్యక్షులు దిశా నిర్దేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారు బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ గారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి గారు కదిరి మాజీ శాసనసభ సభ్యులు ఎంఎస్ పార్థసారధి



గారు బిజెపి జాతీయ కౌన్సిల్ కో కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి గారు మరియు తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు

అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదులు

గర్భిణులకు శ్రీమంతం.. చిన్నారులకు అన్నప్రాసన..

అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం

అంగన్వాడీ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం

పెద్దపీట: మంత్రి సవిత

సోమందేపల్లి సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంకాలం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, ప్రజాసేవలో ఆయన 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ -- ఆంగన్ కా ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సవిత గర్భిణులకు పసుపు--కుంకుమలతో సామూహిక శ్రీమంతం నిర్వహించి, తల్లులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, తల్లులతో మమేకమైన మంత్రి అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సేవలను స్వయంగా పరిశీలించారు. పిల్లలకు అందుతున్న పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను పరిశీలించిన మంత్రి.. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ..గర్భంలో బిడ్డ పడిన నాటి నుంచి ఐదేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లులు, చిన్నారుల సంక్షేమానికి





ఐసీడీఎస్ శాఖ అండగా నిలుస్తోందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాదని, పిల్లల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, మానసిక--శారీరక అభివృద్ధికి పునాది వేసే కేంద్రాలని పేర్కొన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను గుర్తించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమేనని మంత్రి తెలిపారు. అంగన్వాడీ టీచర్ల జీతాలను రూ.4,200 నుంచి రూ.6,000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. ప్రస్తుతం అంగన్వాడీ సిబ్బందికి రూ.12 వేల జీతం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ సిబ్బందికి కూడా అమ్మ ఒడి పథకం ప్రయోజనం అందేలా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా అంగన్వాడీ సిబ్బందికి సెలవు దినాలను పెంచినట్లు తెలిపారు.మన అంగన్వాడీ మన బాధ్యత.. మన పిల్లల ఆరోగ్యం -- మనందరి బాధ్యత అనే సందేశంతో ప్రతి కుటుంబం అంగన్వాడీ కేంద్రాల సేవల్లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి తల్లి, ప్రతి చిన్నారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

బిజెపి జిల్లా మహిళా నాయకు రాలు హేమశ్రీ





లేపాక్షి సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంకాలం : లేపాక్షి మండలంలోని కంచి సముద్రం గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం, చిలమత్తూరు మండలంలోని కోడూరు సెక్టార్ లోని వివిధ అంగన్వాడీ కేంద్రాలల్లో సోమవారం పోషణ మాసోత్సవం కార్య క్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హేమశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచిసముద్రంలోని అంగన్వాడీ కేంద్రా లను స్వయంగా సందర్శించి, అక్కడ ఉన్నా సంబధిత అధికారులను కలిసి పిల్లలకు సంఖ్య, గర్భిణీ స్త్రీల యోగ సమాచారాలను అడిగితెలుసుకొన్నారు. అనంతరం హేమశ్రీ మాట్లాడు తూ సరైన పౌష్టి కాహారం ఆహారం అందించడం వల్ల పిల్లల ఎదుగుదల పై మంచి ప్రభావం చూపుతుంది అని తెలియజేశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు బలాన్ని అందిందిస్తుంది తెలి యజేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం స్త్రీ సంక్షేమం, పిల్లల భవిష్యత్ పట్ల ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహిస్తుంది అని తెలియజేశారు. అలాగే మరింత మంది పిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించి, కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందు కు కృషి చేయాలని అంగన్వాడీ సిబ్బందికి సూచిం చారు. సూపర్ వైజర్ అనితాబాయి మాట్లాడుతూ అంగన్వాడీకేంద్రంలో అందించే గుడ్లు, పౌష్టిక ఆహారం క్రమంగా తీసుకోవా లని ఆరోగ్య విషయాలలో చాలా శ్రద్ధ తీసుకొవాలని తెలియజేశారు. వర్కర్లు, హెల్పర్ల సేవలను కొనియాడుతూ అంగన్వాడీ టీచర్లు రూపా,శశికళ ,బేబీ వారిని ఘనంగా సన్మానించారు. అలాగే కోడూరు సెక్టార్ లోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు ను సునీతా ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కలిపి ప్రభుత్వం మసో త్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, స్థానిక నాయకులు, ఆయాలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం



సోమందేపల్లి సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంకాలం మండల వ్యాప్తంగా సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలను మంత్రి సవిత ఘనంగా సన్మానించారు. చిన్నారులు, తల్లుల సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను మంత్రి అభినందించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరువ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అంగన్వాడీ సీడీపీఓ, సూపర్‌వైజర్, మండల అధికారులు, గ్రామ సచివాలయ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, కూటమి నాయకులు, మహిళా నాయకులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమానికి అధికారుల డుమ్మా

11.40 గంటలైనా హాజరుకాని అధికారులు

వినతులతో ప్రజల ఎదురుచూపులు

12.52 గంటలకు అధి కారులతో ఫోటో దిగి పంపిన తాసిల్దార్

8 నిమిషాల గ్రీవెన్స్



లేపాక్షి సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంకాలం : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాలను మండలాధికారులు తుంగలో తొక్కారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులంతా డుమ్మా కొట్టారు . 11:40 గంటలైనా ఏ ఒక్క అధికారి హాజరు కాలేదు. ఉదయం మండలంలో ఆర్టీసీ బస్సు సర్వీస్ లేకున్నా ప్రాంతాలు చాలా గ్రామాలు ఉన్నాయి 10 గంటల లోపే ప్రాంతాల నుంచి తమ సమస్యలను వచ్చిన హాజరు కాని తీరుపై మండిపడ్డారు. కనీసం సోమవారమైన ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికైనా అధికారులు వస్తారు అనుకుంటే అధికారులు హాజరు కాకుండా డుమ్మా కొట్టారంటూ పలువురు వాపోయారు. అధికారుల తీరు ఉండడం చేతనే ప్రజా సమస్యలు పేరుకు పోతున్నాయని.. కనీసం పట్టించుకునే వారే కరువయ్యారని పలు గ్రామాల వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తీరా 12 :52 గంటలకు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, పలు శాఖల అధికారులు పాల్గొని ఫోటోకి ఫోజు ఇచ్చి వెళ్లిపోవడం జరిగింది. 8 నిమిషాల గ్రీవెన్స్ జిల్లా కలెక్టర్ స్పందించి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కు సమయానికి హాజరై ప్రజా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గల్లీ జనం కోసం ....స్కూటర్ ఎక్కిన సవిత..!!

-మొదటిపేజీ తరువాయి

అలాగే సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన =ూ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీ జూ= నిధులతో సుమారు రూ.50 లక్షల విలువైన బస్ షెల్టర్లు, అర్ ఓ ప్లాంట్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారికి మంత్రి సవిత కృతజ్ఞతలు తెలిపారు.అర్హులైన 50 మంది గ్రామస్తులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. . అర్హులైన వారికి కొత్త పెన్షన్లు, గృహ నిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

పెనుకొండ మున్సిపాలిటీలో సుమారు రూ.20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించామని తెలిపారు..పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, రవాణా సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. .

“మా అజెండా అభివృద్ధి.. ప్రజలకు మౌలిక వసతులు, సంక్షేమం అందించడమని . గత వైసీపీ ప్రభుత్వ అజెండా నరకడం ,స్కామ్ లు,డోర్ డెలివరీ లు చేయడమని మంత్రి సవిత విమర్శించారు.. ప్రజలకు ఏం చేశామో పనుల రూపంలో చూపించడం, అర్హులకు సంక్షేమాన్ని అందించడం, పెనుకొండను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గడ్డ లో .....స్వర్ణ నంది “లక్కీ” సొతం..!!

-మొదటిపేజీ తరువాయి

గోరంట్ల ప్రాంతంలో ఆయన చేస్తున్న నిరంతర సామాజిక సేవా కార్యక్రమాలు, పేదలకు అండగా నిలుస్తున్న తీరును గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అవార్డు అందుకున్న అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తనకు ఈ గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శిరీష రెడ్డి గారికి మరియు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అవార్డు గ్రహీతల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పెద్ద ఎత్తున కళాకారులు, సేవా సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ దేవరాజ్ స్వామి, పుటక శంకర, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడైన జనసైనికునికి....

తోడుగా నిలిచిన “తొట్ల‘

పుట్టపర్తి సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంత్రం.

పుట్టపర్తి మండలం కొట్లపల్లిలో + పొట్టి రెడ్డి ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ లో కాలు కోల్పోగా, ఆ విషయాన్ని తెలుసుకుని ఆయనని పరామర్శించి, 10,000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యాన్ని నింపిన జనసేన పార్టీ నాయకులు తొట్ల గంగాధర్ గారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ఆకు తోట వెంకటేష్, గందోడి ఆదినారాయణ, రామ సుబ్బారెడ్డి, పవన్ కుమార్, దాసరి గోవిందప్ప, దాసరి వెంకటాద్రి, కురాకుల రంగనాథం, సుద్దాల రామాంజనేయులు, ఈడిగ శంకర్, గందోడి కిషోర్, కురాకుల రాజు, వెంకటేష్ నాయక్, మురళి, రామంజి, మారుతి, గందోడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భూతద్దంలో చూసి బురద చల్లుతారా....

క్వాలిటీ లో నో కాంప్రమైజ్..!!



-మొదటిపేజీ తరువాయి

బాధ్యత లేకుండా అసత్య ప్రచారాలు చేయడం సరైనది కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, నిమ్మల శ్రీధర్, చింతా రామచంద్రారెడ్డి, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, జయరాం, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా నెంబర్ దేవరకొండ ఉమాశంకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, కక్కల రఘునాథ్ రెడ్డి,నబీ రసూల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, మారెడ్డిపల్లి నరసింహులు, మల్లాపల్లి మహమ్మద్, గంగిరెడ్డి, మందలపల్లి గంగాధర్, రోహిత్, సుభహన్, శ్రీశైలం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జంప్ రోప్ పోటీల్లో సత్తా చాటిన.....

శ్రీ సత్య సాయి జిల్లా క్రీడాకారులు



పుట్టపర్తి డెస్క్ సెప్టెంబర్ 28: సీమ వార్త సాయంత్రం. పీలేరు సాయి బాబా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వేదికగా సెప్టెంబర్ 27, 28 తేదీల్లో జరిగిన 8వ సబ్-జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జంప్ రోప్ ఛాంపియన్‌షిప్ -- ఏపీ 2026 పోటీల్లో శ్రీ సత్య సాయి జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానం సాధించింది. అలాగే టీమ్ ఈవెంట్‌లో ప్రథమ స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా జంప్ రోప్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహ నాయక్, కోచ్ హనీఫ్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు క్రమశిక్షణతో, పట్టుదలతో సాధన చేసి ఈ ఘనత సాధించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించేలా క్రీడాకారులను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

సీమ వార్త సాయంకాలం
సోమవారం 28
సెప్టెంబర్ 2026

బోయ వాల్మీకి సమితి మండల అధ్యక్షుడు మకాసి వెంకటేశులకు ఘన సన్మానం



డి.హీరేహాల్, సెప్టెంబర్ 28 (సీమవార్త సాయంత్రం): డి.హీరేహాల్ మండలం బోయ వాల్మీకి సమితి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మకాసి వెంకటేశులును మండల కేంద్రంలోని పేటకు చెందిన బోయ వాల్మీకి సమితి సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా పేటలోని వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మకాసి వెంకటేశులుకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ బోయ వాల్మీకి సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తూ, సమాజ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మకాసి వెంకటేశులు సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం అంజినేయ , నాగలాపురం లాలీస్వామి, కనికిరి వన్నూరుస్వామి, తలారి సురేష్, మకాసి బసవరాజు, గచ్చి మోహన్ , శ్యామ్ , తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

అధికారుల సహకారంతో ప్రజలకు అండగా నిలుస్తాం: జాతీయ మానవ హక్కుల వేదిక మండల వైస్ ప్రెసిడెంట్ లాలీస్వామి



డి.హీరేహాల్, సెప్టెంబర్ 28 (సీమవార్త సాయంత్రం): జాతీయ మానవ హక్కుల వేదిక మండల వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన లాలీస్వామి సోమవారం డి.హీరేహాల్ ఎస్సై గురుప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజల హక్కులకు సంబంధించిన పలు అంశాలపై ఎస్సైతో చర్చించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, తమ పరిధిలో పరిష్కరించగల సమస్యలను అధికారుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని లాలీస్వామి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ తరఫున సహకారం అందించాలని ఎస్సై గురుప్రసాద్ రెడ్డిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ వాల్మీకి సమితి మండల అధ్యక్షుడు మకాశి వెంకటేశులు, కనికిరి వన్నూరుస్వామి, తలారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమ్మెకు మాలమహానాడు సంఘం నాయకులు మద్దతు



మడకశిర సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంకాలం సమస్యల పరిష్కారం కోసం గత 13 రోజులుగా చేపట్టిన వీఆర్ఏల సమ్మెకు సోమవారం మాల మహానాడు సంఘం నాయకులు మద్దతు తెలిపారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన వీఆర్ఏల సమ్మెకు మాల మహానాడు సంఘం నాయకులు సోంకుమార్, మూర్తి తదితరులు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వెంటనే ప్రభుత్వము చర్యలు తీసుకొని వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

నాయనపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవం



లేపాక్షి సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంకాలం : మండలంలోని నయనాపల్లి అంగన్ వాడీ కేంద్రంలో సోమవారం పోషణ మహోత్సవ కార్య క్రమాన్నినిర్వహించారు. సీడీపీవో వరలక్ష్మి, సూపర్వై జర్ సునీత బాయి ఆదేశాల మేరకు అంగన్‌వాడీ ఉత్స వం, పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని లబ్ధిదారుల నడుమ ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్య క్రమంలో పాల్గొన్న అధికారులు, నిర్వాహకులు గర్భిణులు, బాలింతలు, తల్లులకు అంగన్‌వాడీ ద్వారా అందుతున్న వివిధ రకాల సేవలు, పోషకాహార ప్రాధాన్యత గురించి వివరంగా తెలియ జేశారు.ఈ కార్య క్రమంలో ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు యశోధర రావు, రామాంజనేయులు, మమత, చంద్రకళ, టీచర్లు ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు జయశ్రీ, ఈ.నాగమణి,ముద్ద గంగమ్మ , హెల్పర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ సదాశివ రెడ్డి హాజరయ్యారు.

తుమ్మల అంగన్వాడీ కేంద్రంలో... పోషణ వారోత్సవాలు





సేవా వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమం పాల్గొన్న.... బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింత శరత్ కుమార్ రెడ్డి.

అమడుగూరు సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంత్రం. సేవా వారోత్సవాల్లో భాగంగా ఈరోజు అమడుగూరు మండలం తుమ్మల గ్రామంలోని కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో పోషణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకే ఈ సందర్శనలు చేపడుతున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందిస్తున్న బాలామృతం, చిక్కీలు, కోడిగుడ్లను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారంపై ప్రజలు అవగాహన పెంచుకుని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని సన్మానించారు. తక్కువ వేతనాలతో గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న చిరు ఉద్యోగుల కృషి వల్లే ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుందని, వారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తే ప్రభుత్వానికి మరింత మంచి పేరు వస్తుందని అభినందించారు.ఈ కార్యక్రమంలో సేవా వారోత్సవాల జిల్లా కో-కన్వీనర్ మేకల శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ హైదరవలి, తుమ్మల స్కూల్ కమిటీ అధ్యక్షుడు జయరాములు, శ్రీనివాసులు, అంగన్వాడీ సిబ్బంది సరళమ్మ, సవిత , లక్ష్మీదేవి అశ్వినం అశ్వినమ్మ ,బేబీ, నిర్మల ,అరుణజ్యోతి పాల్గొన్నారు.

అగళి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట వైఎస్సార్‌సీపీ నిరసన

మడకశిర సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ పరిధిలోని మారుమూల ప్రాంతమైన అగళి మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతుల ను, ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అగళి మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి అగళి వైఎస్సార్ సర్కిల్ బస్టాండ్ నుంచి పురవీధుల గుండా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ.. మండలంలో తగిన వర్షపాతం నమోదు కాకపోవడంతో పంటలు ఎండిపోతున్నా యని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ అగళి మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు ప్రభుత్వానికి పంపిన నివేదికలో అగళి మండలాన్ని కరువు మండలంగా పరిగణించాలని కోరుతూ, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అగళి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు, ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు మండలంగా ప్రకటించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తే వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని ఈరలక్కప్ప హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, సీనియర్ వైకాపా నాయకులు మాజీ జెడ్పీటీసి శివన్న, మహేంద్ర, సతీష్ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



శ్రీ గణేష్ ఉత్సవ సమితి సమావేశం.

-పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు.

హిందూపురం: సెప్టెంబర్ 28 సీమ వార్త సాయంత్రం. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని వాసవి ధర్మస్థల రోడ్డులోని వాసవి కళ్యాణ మండపంలో శ్రీ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి గోరంట్ల రమణ, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ణతీ వివేక్ కుళ్లాయప్ప, అనంతపురం జిల్లా కార్యదర్శి విశ్వేశ్వర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఈ ఏడాది నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో ఎదురైన లోటుపాట్లు, అధికారుల సహకారం, వారి నిర్వాహకులపై ప్రవర్తించిన తీరు, ఉత్సవాల నిర్వహణలో ఎదురైన సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి తీసుకునే నిర్ణయాలను పాటిస్తూ, ఉత్సవాలను మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, భక్తి మార్గంలో అంగటితంగా హిందూ సమాజం ఉత్సవాలను నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హిందూపురం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వై.టి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ ఏడాది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. అలాగే గణేష్ ఉత్సవాల్లో ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన చారు కీర్తీ, త్యాగరాజ్ నగర్‌లోని శ్రీ విశ్వసేన వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో డీజేకు బదులుగా డ్రమ్స్‌తో ఊరేగింపును నిర్వహించి, విగ్రహం త్వరగా ప్రధాన మార్గానికి చేరేలా కృషి చేసి, అదే విధంగా ఉత్సవ కమిటీ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించిన జర్నలిస్ట్ ప్రదీప్ లను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ప్రతిమ, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిమ్మకాయల రాము, బంగారు చంద్ర, టి కె బాబు, రమేష్ రెడ్డి, జె పి కే రాము, రామాంజనేయులు వివిధ వినాయక మండపాల నిర్వాహకులు, తదితర పెద్దలు పాల్గొన్నారు.



పుట్టపర్తిలో బీఎస్పీ పార్టీ భారీ నిరసన ప్రదర్శన

దళితులపై దాడులకు నిరసనగా రెవెన్యూ భవన్ ను ముట్టడించిన నేతలు

బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి : జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్

పుట్టపర్తి, సెప్టెంబర్ 28 (సీమవార్త బ్యూరో) : వైఎస్సార్‌సీపీ అయినా, కూటమి ప్రభుత్వమైనా దళితుల పట్ల ఒకే ధోరణి అవలంబిస్తున్నాయని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. దళితులపై దాడులకు నిరసనగా పుట్టపర్తిలో సోమవారం బీఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. మామిళ్లకుంట క్రాస్ నుంచి రెవెన్యూ భవన్ వరకు ర్యాలీ నిర్వహించి, భవన్ ఎదుట ధర్నా చేసి జేసీ మౌర్య భరద్వాజ్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ నెల 9న చలో రాజ్ భవన్ లో గవర్నర్ కు వినతి ఇచ్చినా స్పందన లేదన్నారు. మడకశిర దళిత యువకుడు విజయభాస్కర్ హత్య కేసు నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. 2024 నుంచి జరిగిన 27 దళిత హత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరారు. బాధిత కుటుంబాలకు రూ.50 లక్షలు, 3 ఎకరాల భూమి, అట్రాసిటీ కేసు నమోదు, పోలీసు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు శ్రీరాములు, అంపావతి గోవిందు, జిల్లా కార్యదర్శులు వాల్మీకి ప్రసాద్, మాల్యవంతం రాంప్రసాద్, నాయకులు ఖాదర్ భాషా, ఇందీవర్, సాకే కుళ్లాయప్ప, చంద్రశేఖర్ పాల్గొన్నారు.





Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881